అర్హులందరికీ ఆరు గ్యారెంటీలు

- జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు
- కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

మద్నూర్/ డోంగ్లీ/ పెద్దకొడప్‌గల్, జనవరి 10: అర్హులందరికీ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అందజేస్తామని జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు అన్నారు. మద్నూర్, డోంగ్లీ, పెద్దకొడప్‌గల్ మండల కేంద్రాల్లో బుధవారం నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. డోంగ్లీ తహసీల్ కార్యాలయంలో ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను ఆయన పరిశీలించారు. గ్రామాల్లో ఎవరైనా మిగిలి ఉంటే వారు కూడా దరఖాస్తు చేసుకునేలా అధికారులు అవగాహన కల్పించాలన్నారు. నియోజకవర్గంలో 80,960, పెద్దకొడప్‌గల్ మండలంలో 7,480 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. మద్నూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దార్ ముజీబ్, ప్రజా ప్రతినిధులు, డోంగ్లీలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంగమేశ్వర్, సర్పంచ్ మాదవీ పాటిల్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు దీన్‌దయాల్, విండో మాజీ చైర్మన్ శివాజీ పాటిల్, తహసీల్దార్ రేణుకా చౌహాన్, నాయబ్ తహసీల్దార్ రాచప్ప, పెద్దకొడప్‌గల్‌లో తహసీల్దార్ దశరథ్, ఎంపీడీవో రాణి, ఎంపీవో సూర్యకాంత్, నాయకులు మల్లప్ప పటేల్, శ్యామప్ప పటేల్, మోహన్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డోంగ్లీలో ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు

మున్నూరుకాపులు సామాజిక సేవలో ముందుంటారు..

మున్నూరుకాపులు సామాజిక సేవలో ముందుంటారని ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు అన్నారు. మద్నూర్‌లోని మున్నూరుకాపు సంఘ భవనంలో ఏర్పాటు చేసిన మహారాష్ట్ర మాజీ సీఎం మారుతీరావు సాంబశివ కన్నవార్ జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. సంఘ భవనానికి నిధులు కేటాయించాలని కోరగా.. ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా సంఘం బాధ్యులు ఎమ్మెల్యేకు శాలువా కప్పి సన్మానించారు.

సెమిఫైనల్‌లో పోరాడి ఓడిన తెలంగాణ

నేడు ఫైనల్‌లో హర్యానాతో తలపడనున్న కర్ణాటక

కబడ్డీ పోటీలో తలపడుతున్న తెలంగాణ వర్సెస్ హర్యాన జట్లు

కామారెడ్డి, జనవరి 10 : కామారెడ్డి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జాతీయ స్థాయి అండర్ 17 బాలుర కబడ్డీ పోటీలు బుధవారం కొనసాగాయి. ఇందులో భాగంగా సెమిఫైనల్ పోటీలు నిర్వహించారు. కర్ణాటక వర్సెస్ ఢిల్లీ మధ్య జరిగిన తొలి సెమిఫైనల్‌లో 7 పాయింట్ల తేడాతో కర్ణాటక విజయం సాధించింది. రెండో సెమిఫైనల్‌లో హర్యాన వర్సెస్ తెలంగాణ పోటీ పడగా 29 పాయింట్లతో హర్యాన విజయం సాధించింది. తెలంగాణ జట్టు చివరి వరకు పోరాడి ఓడింది. గురువారం హర్యాన వర్సెస్ కర్ణాటక జట్లు ఫైనల్‌లో పోటీ పడనున్నాయి. మ్యాచ్ అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు ముగింపు సమావేశంలో విజేతలకు బహుమతుల వితరణ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

సంక్రాంతి సెలవుల్లో జాగ్రత్తలు తీసుకోవాలి

కామారెడ్డి, జనవరి 10 : సంక్రాంతి సెలవుకు సొంత గ్రామాలకు వెళ్లే వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ సింధూశర్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంక్రాంతికి పిల్లలకు సెలవులు ఉండడంతో సొంత ఊరులో పండుగలు జరుపుకోవాలని చాలా మంది తమ ఇండ్లకు తాళాలు వేసి వెళ్తుంటారని, ఇదే అదునుగా భావించి దొంగలు చోరీలకు పాల్పడే అవకాశం ఉందని తెలిపారు. ఇంటికి తాళం వేయకుండా ఒక వ్యక్తి ఇంట్లో ఉంచడం మంచిదని సూచించారు. బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలని తెలిపారు. బస్సు ఎక్కే సమయంలో జాగ్రత్తలు పాటించాలని అన్నా రు. అనుమానాస్పదంగా ఎవరైనా కొత్త వ్యక్తులు వీధుల్లో తిరిగితే 'డయల్ 100'కు ఫోన్ చేయాలని సూచించారు. కోడి పందేలకు అనుమతి లేదని, ఎవరైనా కోడి పందేలు ఆడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గాలిపటాలు ఎగురవేసే సమయంలో పిల్లలకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

డాటా ఎంట్రీని పకడ్బందీగా చేపట్టాలి

గాంధారి/బాన్సువాడ/పిట్లం, జనవరి 10 : గాంధారి గ్రామ పంచాయతీ, తహసీల్, ఎంపీడీవో, ఈజీఎస్ కార్యాలయాల్లో ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ డాటా ఎంట్రీ ప్రక్రియ చేపడుతున్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో నమోదు ప్రక్రియను ఎంపీడీవో సతీశ్ బుధవారం పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా డాటా ఎంట్రీని పకడ్బందీగా చేపట్టాలని ఆయన కంప్యూటర్ ఆపరేటర్లకు సూచించారు. బాన్సువాడలోని మండల పరిషత్ కార్యాలయంలో డాటా ఎంట్రీ ఆపరేటర్లు 8,624 దరఖాస్తులను ఆన్‌లైన్ చేసినట్లు ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో సుమారు 8 వేల దరఖాస్తులు రాగా, ఇప్పటి వరకు 6 వేల 28 దరఖాస్తులను ఆన్‌లైన్ చేసినట్లు మున్సిపల్ మేనేజర్ మల్లికార్జున్ రెడ్డి తెలిపారు. బుధవారం టౌన్ ప్లానింగ్ రీజినల్ డైరెక్టర్ జిల్లా స్పెషల్ అధికారి నర్సింహారెడ్డి దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ రమేశ్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రశాంత్, సృజన్‌రెడ్డి, శ్రావణ్‌కుమార్ తదితరులు ఉన్నారు. పిట్లం మండలంలోని ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలు అందించిన దరఖాస్తు ఫారాలను ఎంపీడీవో వెంకటేశ్వర్, ఎంపీవో బ్రహ్మంలు 38 కేంద్రాలను ఏర్పాటు చేసి డాటా ఎంట్రీ చేపట్టారు.

'దివ్య హస్తం' సేవలు అభినందనీయం

జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.ఎన్.శ్రీదేవి

కామారెడ్డి, జనవరి 10 : జిల్లా కేంద్రంలోని దివ్య హస్తం ట్రస్ట్‌ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.ఎన్.శ్రీదేవి బుధవారం సందర్శించారు. ఈ ట్రస్ట్‌లో గోమయంతో వాతావరణం కాలుష్యం లేకుండా ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయంగా పూర్తిగా బయోడిగ్రేడబుల్‌గా తయారు చేస్తున్న 15 రకాల వస్తువులను పరిశీలించారు. పర్యావరణాన్ని కాపాడడానికి ప్లాస్టిక్‌ను వాడకుండా ఈ వస్తువులను తయారు చేయడం ఇతరులకు ఆదర్శమని దివ్య హస్తం ట్రస్ట్ నిర్వాహకురాలు పోశవ్వను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా కోర్టు సూపరింటెండెంట్ చంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దివ్య హస్తం ట్రస్ట్ నిర్వాహకురాలు పోశవ్వను సన్మానించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి

రైస్‌మిల్‌ను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

కాచాపూర్‌లోని శ్రీవెంకటరమణ రైస్‌మిల్‌లో అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ చంద్రమోహన్

భిక్కనూరు, జనవరి 10 : మండలంలోని కాచాపూర్ గ్రామంలో వెంకటరమణ రైస్‌మిల్‌ను అదనపు కలెక్టర్ చంద్రమోహన్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మిల్లుకు అందించిన ధాన్యం, ఎఫ్‌సీఐకి యాజమాన్యం అప్పగించిన బియ్యం వివరాలను పరిశీలించారు. లక్ష్యం మేరకు సీఎంఆర్ పూర్తిచేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాగా పనిచేస్తున్న మిల్లులకే సీఎంఆర్ కేటాయిస్తామని తెలిపారు. ఆయన వెంట జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి మల్లికార్జున్ బాబు, డిప్యూటీ తహసీల్దార్ ఉన్నారు.

డ్రం సీడర్‌తో వరి నాట్లు

భిక్కనూరు, జనవరి 10 : మండలంలోని లక్ష్మీదేవునిపల్లి గ్రామంలో బుధవారం వ్యవసాయ శాఖ అధికారులు పంట పొలాలను పరిశీలించారు. ఇందులో భాగంగా ఈ యాసంగి పంటల సాగులో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులు, మెళకులు, నారుమడి సస్యరక్షణ చర్యలు, నాట్లు వేసే పద్ధతులపై కామారెడ్డి ఏడీఏ అపర్ణ అవగాహన కల్పించారు. ఓ రైతు పొలంలో డ్రం సీడర్ పరికరాన్ని ఉపయోగించి వరి నాట్లు వేశారు. దీని ద్వారా కూలీల సంఖ్య, విత్తన మోతాదు తగ్గించుకోవచ్చని, ఎకరాకు రూ. 6వేల వరకు పెట్టుబడి భారం తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో ఏవో రాధారెడ్డి, ఏఈవోలు వినోద్‌గౌడ్, రజిత పాల్గొన్నారు.

లక్ష్మీదేవునిపల్లిలో డ్రం సీడర్ ద్వారా వరి నాటును పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

ముగిసిన మల్లన్న జాతర

కామారెడ్డి, జనవరి 10 : మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లిలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న మల్లన్న జాతర బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా చివరి రోజు చక్రతీర్థం, నాగవెల్లి నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. మూడు రోజులుగా ఒడిబియ్యం, వేలం పాటల ద్వారా 79,120 రూపాయలు ఆదాయం వచ్చిందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

బడిబయటి పిల్లల గుర్తింపు

మాచారెడ్డి, జనవరి 10 : ఇటుక బట్టీలో పనిచేసే వలస కార్మికుల పిల్లలను సీఆర్పీ సంజీవ్ బుధవారం గుర్తించి బడిలో చేర్పించారు. మాచారెడ్డి, అక్కాపూర్ గ్రామ శివారులోని ఇటుక బట్టీలో పనిచేస్తున్న ఏడుగురు బడిబయటి పిల్లలను గుర్తించి అక్కాపూర్ జడ్పీహెచ్‌ఎస్‌లో ముగ్గురిని, గజ్యానాయక్‌తండా, ఎక్స్‌రోడ్‌లోని ప్రైమరీ పాఠశాలలో నలుగురు పిల్లలను బడిలో చేర్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మంజుశ్రీ, రాజేశ్వరీదేవి పాల్గొన్నారు.

'వేతనాలు చెల్లించాలి'

బాన్సువాడ, జనవరి 10 : డివిజన్‌లోని వసతి గృహాల్లో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ సిబ్బందికి వేతనాలు చెల్లించాలని జిల్లా అధ్యక్షుడు బాగయ్య అన్నారు. పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో డివిజన్ స్థాయి వసతి గృహాల్లో అవుట్ సోర్సింగ్ కింద విధులు నిర్వహించే ఏజెన్సీ నిర్వాహకులు, స్వీపర్లు తదితర సిబ్బంది బుధవారం సమావేశమయ్యారు. ప్రభుత్వం వేతనాలను వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లాస్థాయి ఎస్సీ, ఎస్టీ, బీసీ, రోజువారీ కాంట్రాక్టు ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు రాములు, ఉపాధ్యక్షుడు శంకర్ పాల్గొన్నారు.

నేషనల్ కౌన్సిల్ చైర్మన్‌ను కలిసిన టీఎన్జీవోస్ నాయకులు

కామారెడ్డి, జనవరి 10 : హైదరాబాద్‌లో ఆలిండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ చైర్మన్ సుభాష్ లంబ టీఎన్జీవోస్ నాయకులు బుధవారం కలిశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఉద్యోగ వ్యతిరేక విధానాలకు నిరసనగా హైదరాబాద్‌లో చేపట్టనున్న నిరసన, ఒక రోజు సమ్మె కార్యక్రమానికి సంబంధించిన సన్నాహక సమావేశంలో భాగంగా నేషనల్ కౌన్సిల్ చైర్మన్ సుభాష్ లంబతోపాటు టీఎన్జీవోస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీశ్‌ను జిల్లా టీఎన్జీవోస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నూతనంగా ఆలిండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఉపాధ్యక్షుడిగా జగదీశ్ ఎన్నికైన సందర్భంగా శాలువాతో సత్కరించారు. టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నరాల వెంకట్‌రెడ్డి, కార్యదర్శి సాయిలు, సెంట్రల్ సంయుక్త కార్యదర్శి నాగరాజు, కోశాధికారి దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కామారెడ్డి/రామారెడ్డి, జనవరి 10 : జిల్లా కేంద్రంలోని డీఈవో కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్‌టీఎఫ్) నూతన క్యాలెండర్‌ను డీఈవో రాజు బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఆర్‌టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బషీర్, కార్యదర్శి రాజేశ్వర్, పరీక్షల విభాగం అధికారి నీలం లింగం, డీసీఈబీ సెక్రటరీ బలరాం, సభ్యులు కరుణాకర్, సంతోష్, యాదగిరి, మురళి, సత్యం పాల్గొన్నారు. మున్నూరు కాపు సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను సంఘం రామారెడ్డి అధ్యక్షుడు గాండ్ల నర్సింహులు ఆధ్వర్యంలో బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి కడెం భైరయ్య, కోశాధికారి ఇసాపేట్ భైరయ్య, ఉపాధ్యక్షుడు నేరెళ్ల నర్సింహులు, సభ్యులు పాల్గొన్నారు.

అక్రమ నీటి వినియోగాన్ని అడ్డుకోవాలి

మాట్లాడుతున్న ఎంపీపీ రాజ్‌దాస్

ఎల్లారెడ్డి, జనవరి 10: పోచారం ప్రాజెక్టు నుంచి నీటిని అక్రమంగా వినియోగిస్తున్న వారిని అడ్డుకోవాలని, ఆయకట్టు రైతులకు సాగు నీరు సక్రమంగా అందేవిధంగా చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరారు. నాగిరెడ్డిపేట మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ రాజ్‌దాస్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. సమావేశంలో నీటిపారుదల శాఖ సమీక్ష సందర్భంగా ఆత్మాకూర్ సర్పంచ్ బాల్‌రెడ్డి మాట్లాడుతూ.. పోచారం ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో వందలాది మోటర్లు పెట్టి నీటిని అక్రమంగా వినియోగించుకుంటున్నారని అన్నారు. దీంతో చివరి ఆయకట్టు పొలాలకు సరిగా నీరు సరఫరా కావడం లేదని తెలిపారు. ఈసారి 'బీ' జోన్ రైతులకు నీరు అందాల్సి ఉన్నదని, ప్రాజెక్టులో అక్రమంగా ఏర్పాటు చేసిన మోటర్లను అధికారులు తొలగించాలని కోరారు. దీనికి పలువురు సభ్యులు మద్దతు తెలిపారు. అనంతరం ఆయా శాఖల వారీగా సమీక్షలు నిర్వహించారు. సమావేశంలో ఎంపీడీవో రఘు, ఎంపీవో శ్రీనివాస్, జడ్పీటీసీ మనోహర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్రామాల్లో అక్షింతల పంపిణీ

ఎల్లారెడ్డి రూరల్/ గాంధారి/ రాజంపేట, జనవరి 10: అయోధ్య పూజిత అక్షింతల పంపిణీ కార్యక్రమంతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంటున్నది. శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అక్షింతలను గ్రామాల్లో ఇంటింటికీ పంపిణీ చేస్తున్నారు. మల్లయ్యపల్లి గ్రామస్తులు సర్పంచ్ ఎల్లయ్య ఆధ్వర్యంలో బైక్ ర్యాలీగా వచ్చి ఎల్లారెడ్డి నుంచి అక్షింతలను తీసుకెళ్లారు. గాంధారి భోగేశ్వరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ అక్షింతలను అందజేశారు. రాజంపేట మండలం బస్వన్నపల్లిలో అక్షింతలను పంపిణీ చేశారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న గండివేట్ గ్రామస్తులు

గాంధారి, జనవరి 10: మండలంలోని గండివేట్ గ్రామస్తులు పలువురు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావును హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి, శాలువా కప్పి సత్కరించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో బండారి పరమేశ్, చిటికె రమేశ్, పద్మ శంకర్, అయ్యాల సంజీవ్, డిష్ కాశీరాం, ప్రకాశ్ తదితరులు ఉన్నారు.

సేవాలాల్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలి..

ఎల్లారెడ్డి రూరల్, జనవరి 10: సేవాలాల్ మహరాజ్ జయంతిని ప్రభుత్వం సాధారణ సెలవుగా ప్రకటించాలని కోరుతూ ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావుకు జిల్లా గోర్ సేన యూత్ ప్రెసిడెంట్ ప్రేమ్ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావిస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. గోర్ సేన సభ్యులు వెంకటేశ్ చౌహాన్, సంతోష్, బాబు, గణేశ్ పాల్గొన్నారు.

జిల్లాస్థాయి క్రీడలకు విద్యార్థుల ఎంపిక

నిజాంసాగర్, జనవరి 10: ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా జిల్లాస్థాయి క్రీడా పోటీలకు మండలానికి చెందిన 53 మంది విద్యార్థులు పలు క్రీడా విభాగాల్లో ఎంపికయ్యారు. త్వరలో నిర్వహించే జిల్లాస్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ చంద్రకళ, పీఈటీలు నటరాజ్, వెంకట్, పీడీలు మహేశ్, కాశీరాం, రాజు తెలిపారు.

విద్యార్థులకు నోట్‌బుక్కులు పంపిణీ

రామారెడ్డి, జనవరి 10: మండలంలోని ఉప్పల్‌వాయి గ్రామ ఇటుక బట్టీల వద్ద ఏర్పాటు చేసిన ఆవాస పాఠశాల విద్యార్థులు బుధవారం నోటుబుక్కులు, పెన్నులు, పెన్సిళ్లను ఉచితంగా పంపిణీ చేశారు. అడ్లూర్ ఎల్లారెడ్డికి చెందిన కుంట నవీన్, రామారెడ్డి మండల సీఆర్పీ మహమూద్ కలిసి వాటిని అందజేశారు. కార్యక్రమంలో వలంటీర్లు వెంకటేశ్, గణేశ్ పాల్గొన్నారు.

పోసానిపేట్ సబ్‌సెంటర్ సందర్శన

రామారెడ్డి, జనవరి 10: మండలంలోని పోసానిపేట్ హెల్త్ సబ్ సెంటర్‌ను రామారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సురేశ్ కుమార్ బుధవారం సందర్శించారు. అర్హులకు వంద శాతం ఇమ్యునైజేషన్ ఇవ్వాలని స్థానిక ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలకు ఆదేశించారు. హైరిస్క్ ప్రసవాలపై అవగాహన కల్పించారు. సబ్‌సెంటర్‌కు వచ్చే రోగుల రికార్డులను తనిఖీ చేశారు. ఆయన వెంట హెచ్‌ఈ భీమ్ ఉన్నారు.

కన్నుల పండువగా 'ఉత్కర్ష్'

నిజాంసాగర్, జనవరి 10: మండలంలోని అచ్చంపేట ఆదర్శ పాఠశాలలో మంగళవారం రాత్రి ఉత్కర్ష్-6 కార్యక్రమం కన్నుల పండువగా కొనసాగింది. మండలంలోని పది ఉన్నత పాఠశాలల విద్యార్థులు, నవోదయ పాఠశాలకు చెందిన సుమారు 300 మంది విద్యార్థులు వివిధ పోటీల్లో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా నోడల్ అధికారి షేక్ సలాం, అచ్చంపేట సర్పంచ్ అనసూయ హాజరై ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. విద్యార్థుల నృత్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంఈవో దేవీసింగ్, ప్రిన్సిపాల్ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వశాంతి గీతా జ్ఞానయజ్ఞం

జెండా వద్ద ప్రార్థనలు చేస్తున్న బాబాలు

సదాశివనగర్, జనవరి 10: మండలంలోని లింగంపల్లి గ్రామ శివారులో ఉన్న శ్రీ కృష్ణ మందిరంలో విశ్వశాంతి గీతా జ్ఞానయజ్ఞం రెండో రోజు బుధవారం కొనసాగింది. ఈ సందర్భంగా ఆలయ పీఠాధిపతి మచాలే బాబా ఆధ్వర్యంలో పారాయణం నిర్వహించారు. జెండా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మూడు రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమం గురువారంతో సంపూర్ణం కానున్నది. భక్తులకు గీతోపదేశం చేస్తున్నారు. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి బాబాలు, భక్తులు హాజరయ్యారు. భక్తుల కోసం ప్రత్యేక వసతి, భోజన ఏర్పాట్లు చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

చేయి, చేయి కలిపి.. పంట కాలువను శుభ్రం చేసుకొని..

పోచారం ప్రాజెక్టు ఆయకట్టుకు త్వరలో నీటిని విడుదల చేయనున్నారు. పంట కాలువలో చెత్తాచెదారం పేరుకుపోవడంతోపాటు పిచ్చి మొక్కలు పెరిగాయి. దీంతో ఎలారెడ్డి శివారులోని 51డీ పరిధిలోని కాలువను బాగు చేయడం కోసం రైతులు చేతులు కలిపారు. కాలువలో పేరుకుపోయిన చెత్త, మట్టిని తొలగించడంతోపాటు గట్టుపై ఉన్న పిచ్చి మొక్కలను స్వచ్ఛందంగా శ్రమదానం చేసి తొలగించారు. వారిని ఆదర్శంగా తీసుకోవాలని పలువురు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు.

- ఎల్లారెడ్డి, జనవరి 10

यूनियन बैंक
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వ రంగ సంస్థ
కామారెడ్డి శాఖ (02151)
ఇ.నం. 1-10-66 & 67, సిరిసిల్ల రోడ్, కామారెడ్డి-503111
Email:ubin0802158@unionbankofindia.bank

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
{రూల్ 8(1)}

దిగువ సంతకందారు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కామారెడ్డి శాఖ** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి అరవై రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం 12-10-2023 నాటికి **రూ. 12,90,549.31/- (పన్నెండు లక్షల తొంభై వేల ఐదు వందల నలభై తొమ్మిది రూపాయల ముప్పై ఒక్క పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ తిరిగి చెల్లించాల్సిందిగా **రుణగ్రహీత(లు) : శ్రీమతి గౌసియా బేగం, భర్త ఉస్మాన్,** డి.నం. 5-8-222, అశోక్ నగర్, విజయ బ్యాంక్ దగ్గర, కామారెడ్డి, తెలంగాణ-503111., మొబైల్: 9397333111. **సహ-రుణగ్రహీత(లు): శ్రీ మహమ్మద్ ఇర్ఫాన్, తండ్రి ఉస్మాన్,** డి.నం. 5-8-222, చర్చ్‌రోడ్, విజయ బ్యాంక్ దగ్గర, కామారెడ్డి, తెలంగాణ-503111., మొబైల్: 8008468786, **హామీదారు(లు): శ్రీ మహమ్మద్ జహీద్, తండ్రి మహమ్మద్ లతీఫ్,** ఇ.నం. 1-3-158, ఉస్మాన్‌పురా, కామారెడ్డి, తెలంగాణ-503111, మొబైల్: 9951700070 వారిని కోరుతూ **18-10-2023 తేదీగల డిమాండ్ నోటీసు** జారీ చేశారు.
రుణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాల్ని వినియోగించి దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **06 జనవరి, 2024న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/హామీదారుకు , సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏవేని లావాదేవీలు 12-10-2023 నాటికి **రూ. 12,90,549.31/- (పన్నెండు లక్షల తొంభై వేల ఐదు వందల నలభై తొమ్మిది రూపాయల ముప్పై ఒక్క పైసలు మాత్రమే)** మరియు తేదీ నాటికి ఇతర ఛార్జీలతో సహ వడ్డీ కలిపి సదరు మొత్తం కొరకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, న్యూ టౌన్ కామారెడ్డి శాఖ** చార్జ్‌కి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు రుణగ్రహీతకు అందుబాటులో గల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్(8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

సెక్యూర్డ్ ఆస్తుల వివరణ:
సెక్యూర్డ్ ఆస్తుల వివరణ: M.C &M.P, కామారెడ్డి, రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా కామారెడ్డి, Z.P & రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్ పరిధిలో కామారెడ్డి టౌన్ & జిల్లా వద్ద అశోక్‌నగర్ కాలనీ, విజయ బ్యాంక్ దగ్గర, బ్లాక్ నం.8, వార్డ్ నం.5లోగల విస్తీర్ణం ఉత్తరం నుండి దక్షిణం: 90.0 అడుగులు మరియు తూర్పు నుండి పడమర: 30.0 అడుగులు, మొత్తం విస్తీర్ణం: 2700.00 చ.అడుగులు, సైట్ ఏరియా 300.00 చ.గజాలు/249.0 చ.మీటర్లు, దీనిలో ప్లింత్ ఏరియా కవర్ చేయబడినది 2700.00 చ.అడుగులు, LP నం. 385/75 ప్రకారం సర్వే నం. 824లో ఖాళీ ప్లాట్‌పై నిర్మించిన ఇ.నం. 5-8-222 కలిగిన RCC రూఫ్ నివాస ఇల్లు. **సరిహద్దులు:** ఉత్తరం: 40.0 అడుగుల వెడల్పు రోడ్, దక్షిణం: సాయిలు మరియు రాజు ప్లాట్, తూర్పు: బాలయ్య ఇల్లు, పడమర: బెస్త మల్లేష్ ఖాళీ ప్లాట్.

తేది: 06-01-2024 — సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: కామారెడ్డి — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వ రంగ సంస్థ
కామారెడ్డి శాఖ (02151)
ఇ.నం. 1-10-66 & 67, సిరిసిల్ల రోడ్, కామారెడ్డి-503111
Email:ubin0802158@unionbankofindia.bank

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
{రూల్ 8(1)}

దిగువ సంతకందారు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కామారెడ్డి శాఖ** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి అరవై రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం 03-10-2023 నాటికి **రూ. 21,28,872/- (ఇరవై ఒక్క లక్షల ఇరవై ఎనిమిది వేల ఎనిమిది వందల డెబ్బై రెండు రూపాయలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ తిరిగి చెల్లించాల్సిందిగా **రుణగ్రహీత(లు) : శ్రీ నల్లోల రాజు, తండ్రి సాయిలు బుచ్చయ్య,** ఇ.నం. 6-10-24, హమాల్‌వాడి, నిజామాబాద్, తెలంగాణ-503002, మొబైల్: 7989694523, **సహ-రుణగ్రహీత(లు): శ్రీమతి గైని ప్రియ అలియాస్ రూప, భర్త నల్లోల రాజు,** ఇ.నం. 5-6-244, NGO's కాలనీ, కామారెడ్డి, తెలంగాణ-503111, మొబైల్: 9440659812 వారిని కోరుతూ **06-10-2023 తేదీగల డిమాండ్ నోటీసు** జారీ చేశారు.
రుణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాల్ని వినియోగించి దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **06 జనవరి, 2024న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/హామీదారుకు , సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏవేని లావాదేవీలు 03-10-2023 నాటికి **రూ. 21,28,872/- (ఇరవై ఒక్క లక్షల ఇరవై ఎనిమిది వేల ఎనిమిది వందల డెబ్బై రెండు రూపాయలు మాత్రమే)** మరియు తేదీ నాటికి ఇతర ఛార్జీలతో సహ వడ్డీ కలిపి సదరు మొత్తం కొరకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కామారెడ్డి శాఖ** చార్జ్‌కి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు రుణగ్రహీతకు అందుబాటులో గల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్(8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

సెక్యూర్డ్ ఆస్తుల వివరణ:
సెక్యూర్డ్ ఆస్తుల వివరణ: M.C., M.P మరియు Z.P & రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, కామారెడ్డి & రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్ పరిధిలో కామారెడ్డి టౌన్, మండలం & జిల్లా, దేవన్‌పల్లి వద్దగల విస్తీర్ణం ఉత్తరం నుండి దక్షిణం: తూర్పు వైపు 50'.0'' అడుగులు మరియు తూర్పు నుండి పడమర: 20'.1 1/2'' అడుగులు మరియు మొత్తం విస్తీర్ణం: 1006.25 చ.అడుగులు (111.80 చ.గజాలు), 93.48 చ.మీటర్లకు సమానమైనది, దీనిలో ప్లింత్ ఏరియా కవర్ చేయబడినది 745.4 చ.అడుగులు, GP LP నం. 3/86 ప్రకారం సర్వే నం. 212/2Aలో ఖాళీ ప్లాట్ నం. 12 యొక్క తూర్పు సగం పోర్షన్‌పై నిర్మించిన కొత్త సెమీ ఫినిష్డ్ RCC రూఫ్ ఇల్లు యావత్తూ. **సరిహద్దులు:** ఉత్తరం: MA రఫీక్ ఖాళీ ప్లాట్, దక్షిణం: 30.0 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: పొరుగువారి ఖాళీ ప్లాట్, దక్షిణం: ఖాళీ ప్లాట్ నం. 12 యొక్క మిగిలిన పశ్చిమం సగం పోర్షన్

తేది: 06-01-2024 — సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: కామారెడ్డి — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED TEACHERS
★Wanted Teacher's to teach Abacus English, Maths, Physics, Social & Lady Accountant Nursery to X -Std E/M Only Contact : **83095 82476.**
NTZ-324502

CHANGE OF NAME
★I'm SERIGIRI NAVYA SRI, W/o. Serigiri Venkatesh, R/o. Wadiate Morthad Mdl., Nizamabad District, TS, have Changed My Name as SIRIGIRI NAVYA SRI, W/o. Sirigiri Venkatesh.
NT-319329

CHANGE OF NAME
★I'm SERIGIRI VENKATESH, S/o. Serigiri Prasad, R/o. Wadiate Morthad Mdl., Nizamabad District, TS, have Changed My Name as SIRIGIRI VENKATESH, S/o. Sirigiri Prasad.
NT-319327

CHANGE OF NAME
I SUDI LAXMI W/O SUDI GANGADHAR (Old name) H.No.3-47/1, Vill: Deekampally, Mdl: Makloor, Dist. Nizamabad, T.S.,Changed My Name as SUDHI LAXMI W/O SUDHI GANGADHAR (New name)

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
" పేరు మార్పిడి " ప్రకటన
4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్ : 91827 77590

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.